



రికవరీ చేసిన సొత్తును చూపుతున్న నారాయణపేట డీఎస్పీ లింగయ్య

ఎన్నికల జోరు.. హామీల హోరు

- ఈ సంవత్సరం పార్లమెంటు, ఎమ్మెల్సీ ఉప ఎన్నికలతో హడావిడి
- రెండు సిట్టింగు సీట్లను కోల్పోయిన బీఆర్‌ఎస్.. ఎమ్మెల్సీతో ఊరట
- బీజేపీ రెండోసారి పాలమూరు స్థానంపై విజయ ఢంకా
- గ్యారెంటీల అమలును ప్రాధాన్యంగా తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- సొంత జిల్లా కావడంతో ఎక్కువసార్లు పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి
- స్థానిక సంస్థలపై బీజేపీ గురి.. ప్రతిష్ఠాత్మకంగా సభ్యత్వ నమోదు డ్రైవ్
- నిర్మాణంపై దృష్టి సారించని.. కాంగ్రెస్, బీఆర్‌ఎస్..
- వ్యక్తులపైనే ఆధారం



నాగర్‌కర్నూల్ విజయ సంకల్ప సభలో పాల్గొన్న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ (ఫైల్)

ఆంధ్రజ్యోతి రౌండప్ 2024

మహబూబ్‌నగర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కాలగతిలో 2024 కలిసిపోనుంది. ఈ ఏడాది కొందరికి చేదు అనుభవాలను మిగిల్చగా.. మరికొందరికి తీపి జ్ఞాపకాలను అందించింది. ముఖ్యంగా రాజకీయ యవనికపై ఈ సంవత్సరం చాలా ప్రత్యేకంగా చెప్పకోవాల్సి ఉంది. ఎవరు గెలిచారు.. ఎవరు ఓడారనే విషయాలు మాత్రమే కాకుండా భిన్నమైన తీర్పులను ప్రజలు ఇచ్చారు. 2023 సంవత్సరం చివర్లోనే రాష్ట్రంలో పదేళ్ల పాలించిన బీఆర్‌ఎస్‌ను గద్దె దించుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు అనూహ్యమైన మెజారిటీలతో గెలిపించి అధికారం అప్పగించిన విషయం తెలిసిందే. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 అసెంబ్లీ స్థానాలకు గాను కేవలం రెండింటిలో బీఆర్‌ఎస్ గెలుపొందగా.. 2025 ప్రారంభంలోనే అందులో ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలోకి జంప్ కావడం ఆ పార్టీకి ఎదురుదెబ్బగానే చెప్పవచ్చు. దీంతో ఆ పార్టీ బలం ఒకటికి పడిపోయింది. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎమ్మెల్సీగా ఉన్న కశిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా గెలవడంతో ఖాళీ అయిన ఆ స్థానానికి ఉప ఎన్నిక జరిగింది. కాంగ్రెస్ పార్టీ తరఫున మన్నె జీవన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ తరఫున నవీన్‌కుమార్ రెడ్డి పోటీపడ్డారు. పూర్తి గెలుపు జోష్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి చాలామంది స్థానిక సంస్థల ఓటర్లు చేరడంతో తమ అభ్యర్థి

(మిగతా 6లో..)



ఎర్రవల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న రాహుల్‌గాంధీ (ఫైల్)

ఒక్కరికి 100 లీటర్ల నీరు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

- మిషన్ భగీరథ ఇంట్రా జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రంగారావు



నారాయణపేట, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లాలో 1,30,160 మిషన్ భగీరథ నీటి కనెక్షన్ల ద్వారా ప్రతీ ఒక్కరికి 100 లీటర్ల నీటిని రోజూ సరఫరా చేస్తున్నామని అంటున్నారు పథకం జిల్లా ఇంట్రా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.రంగారావు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, కుళాయిలకు విధిగా ఆన్ ఆఫ్ బటన్స్ ఏర్పాటు చేసుకోవాలని చెబుతున్నారు. శనివారం ఆయన మిషన్ భగీరథ కార్యాలయంలో 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

జిల్లాలో ఎన్ని నివాసాలు, ఎన్ని నల్లా కనెక్షన్లు ఉన్నాయి?

జిల్లా వ్యాప్తంగా 409 గ్రామాలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో 1,30,160 నల్లా కనెక్షన్లు ఉన్నాయి. అందులో కొత్తవి 11,9221 కాగా, పాతవి 10,939 కనెక్షన్లు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలకు 452, అంగన్‌వాడీ కేంద్రాలకు 603 కనెక్షన్లు ఇచ్చాము. మొత్తం 703 ట్యాంకులు నిర్మించాము.

ఒక నివాసానికి ఎంత తాగు నీరు సరఫరా చేస్తున్నారు?

ఇంట్లో ఐదుగురు ఉంటే 500 లీటర్ల నీళ్లు సరఫరా చేస్తున్నాం. అంటే ఒకరికి విధిగా 100 లీటర్ల నీటిని అందిస్తున్నాం.

ట్యాంకులను శుభ్రం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలొస్తున్నాయి..

గ్రామాలలో పది రోజులకు ఒక సారి తాగునీటి ట్యాంకులను శుభ్రం చేసేలా గ్రామ కార్యదర్శులు చూసుకుంటున్నారు. ట్యాంకుల శుభ్రత బాధ్యతను గ్రామ పంచాయతీలే చూసుకుంటున్నాయి.

స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ కింద ఎన్ని బోర్లు వేశారు?

స్టేట్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి స్పెషల్ డెవలప్‌మెంట్ నిధుల నుంచి అత్యవసరంగా నీటి సరఫరా కోసం కొత్తగా బోర్లు వేశాము. మద్దూర్ మండలంలో 80 బోర్లు, కోస్గిలో 70, నారాయణపేటలో 12, దామరగిద్దలో 18, ధన్వాడలో 12, మరికల్ మండలంలో నాలుగు బోర్లు వేశాము. మక్తల్ నియోజకవర్గంలో 30 బోర్లు వేశారు.

జిల్లాలో ఎంత మంది ఏఈలు పని చేస్తున్నారు?

జిల్లా వ్యాప్తంగా 11 మంది ఏఈలు పని చేస్తున్నారు. మరికల్, మక్తల్ ఏఈల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

చోరీ కేసుల నిందితుడి అరెస్ట్

లక్షలు విలువ చేసే నగలు రికవరీ

నారాయణపేట టౌన్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): చోరీలకు పాల్పడి పోలీసుల నుంచి తప్పించుకొని తిరుగుతున్న నిందితుడిని నారాయణపేట పోలీసులు పట్టుకున్నారు. అతని నుంచి రూ.19 లక్షల విలువ చేసే బంగారం, రూ.1.50 లక్షల విలువ చేసే వెండిని రికవరీ చేసినట్లు నారాయణపేట డీఎస్పీ లింగయ్య తెలిపారు. వివరాలను నారాయణపేట జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు. ఊట్కూరు మండలానికి చెందిన చాపలి భాస్కర్ గతంలో మక్తల్, ఊట్కూరు, మద్దూరు పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో చోరీలకు పాల్పడి, జైలుకు వెళ్లివచ్చాడని తెలిపారు. పోలీసుల అదుపులో ఉన్న భాస్కర్ 2018 ఆగస్టు 10న గొంతుకోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, వైద్యం కోసం మహబూబ్‌నగర్‌కు తీసుకెళ్లారన్నారు. అప్పుడు తప్పించుకున్నాడని చెప్పారు. తర్వాత హైదరాబాద్, బెంగళూరుకు వెళ్లి కూలీగా పని చేశాడన్నారు. ఖర్చులకు డబ్బులు అవసరం ఉండగా మరికల్‌లో శనివారం చోరీకి యత్నించగా, పోలీసులు పట్టుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. భాస్కర్‌పై నారాయణపేట, మరికల్, మక్తల్, కోస్గి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో సుమారు 13 దొంగతనం కేసులు ఉన్నాయన్నారు. నిందితుడి నుంచి 240 గ్రాముల బంగారంతో పాటు రూ.1.50 లక్షల విలువ చేసే వెండిని రికవరీ చేసినట్లు తెలిపారు. నిందితుడిని పట్టుకొని, కేసులను ఛేదించడంలో కృషి చేసిన మరికల్ సీఐ రాజేందర్, నారాయణపేట సీఐ శివశంకర్, మరికల్, నారాయణపేట ఎస్‌ఐలు రాములు, అందె వెంకటేశ్వర్లు, క్రైం పార్టీ పోలీసు బృందం రవీందర్‌నాథ్, తిరుపతిరెడ్డి, లింగమూర్తి, అంజనేయులు, రాములను డీఎస్పీ అభినందించారు. రివార్డులను అందించారు.

గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి 6

రెండో రోజు సీఎం కప్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

హోరాహోరీగా టోర్నీ... 32 జట్లు నాకౌట్‌కు

సీఎం మాస్కులు ధరించి ఆందోళన

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేలకు 6

సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల వినతి

అసెంబ్లీలో మాట్లాడతామని హామీ

ముడా నిధులు పారదర్శకంగా వాడాలి

హైమాస్ట్ లైట్లు.. పాఠశాలలు.. సీసీ రోడ్లకు ప్రాధాన్యం

హరితహారానికి వినియోగించొద్దు

పూర్తిస్థాయి ప్రతిపాదనలతో జనవరి 4న సమావేశం

పాలకమండలి మొదటి సమావేశంలో పాల్గొన్న నలుగురు ఎమ్మెల్యేలు



దివంగత ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యేలు రాంమోహన్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి.మధుసూదన్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి తదితరులు

మహబూబ్‌నగర్, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ముడా) నిధులను అత్యంత పారదర్శకంగా వినియోగించాలని జిల్లా ఎమ్మెల్యేలు సూచించారు. ఆ నిధులను అనవసరమైన పనుల కోసం వెచ్చించరాదని స్పష్టం చేశారు. గతంలో రూ.3.5 కోట్లు హరితహారం పేరిట దుబారా చేశారని, ప్రస్తుతం ఈ నిధులను హరితహారం, మొక్కలు నాటేందుకు వినియోగించొద్దని అభిప్రాయపడ్డారు. శనివారం మహబూబ్‌నగర్‌లోని ముడా కార్యాలయంలో చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్ అధ్యక్షతన పాలకమండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముడా పరిధిలోని మహబూబ్‌నగర్, దేవరకద్ర, జడ్చర్ల, పరిగి ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి.మధుసూదన్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డితోపాటు మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి పాల్గొన్నారు. దేవరకద్ర, జడ్చర్ల నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయకపోవడంతో జనవరి నాల్గో తేదీన పూర్తి స్థాయి ప్రతిపాదనలతో సమావేశం నిర్వహించాలని ఎమ్మెల్యేలు సమావేశాన్ని వాయిదా వేశారు. అయితే ఈ నిధులతో హైమాస్ట్ లైట్లు, పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు, సీసీరోడ్లు వంటి పనులు చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి జిల్లావాసి కావడంతో పెద్ద ఎత్తున నిధులు కేటాయించే అవకాశం ఉందన్నారు. అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని, జిల్లాకు మంచి పేరు తెచ్చేలా పనితీరును మార్చుకోవాలన్నారు. అంతకుముందు ఎమ్మెల్యేలు, చైర్మన్‌లు దివంగత ప్రధానమంత్రి మన్మోహన్ చిత్రపటం వద్ద నివాళి అర్పించారు.

యాసంగికి సమాయత్తం

నారాయణపేట జిల్లాలో 2.31 లక్షల ఎకరాల్లో సాగు అంచనా

అధిక వర్షాలతో రిజర్వాయర్లు, చెరువుల్లో పుష్కలంగా నీరు

నారాయణపేట, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లాలో యాసంగి సాగుకు రైతాంగం సన్నద్ధమైంది. 2.31 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవనున్నట్లు అధికారులు అంచనా వేశారు. అందులో వరి పంటను అత్యధికంగా లక్షా 30 వేల ఎకరాల్లో సాగు చేయనున్నారు. ఇప్పటికే వేరుశనగ, తెల్ల జొన్న సాగు చేశారు. బోర్ల కింద కరిగెట్లు చేస్తుండగా, కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో నాట్లు మొదలయ్యాయి. గత ఏడాది యాసంగిలో లక్షా 20 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఈ సారి వర్షా కాలంలో భారీ వర్షాలు కురిశాయి. జిల్లాలో జూన్ నుంచి డిసెంబరు 28వ తేదీ వరకు 568.7 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి గాను 978.2 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. 72 శాతం అధిక వర్షపాతం నమోదైంది. అధిక వానలతో సంగంబండ, భూత్పూర్ రిజర్వాయర్లతో పాటు చెరువులు, కుంటల్లో నీరు ఉంది. దాంతో పంటల సాగుకు కలిసిరానుంది. అధిక వర్షపాతం నమోదుతో భూగర్భ జలాలు కూడా పెరిగాయి.



మక్తల్ మండలం పారేవుల దగ్గర నాట్లు వేస్తున్న కూలీలు

పీయూ బంద్ ప్రశాంతం

తరగతులను స్వచ్ఛందంగా బహిష్కరించిన విద్యార్థులు 7

సర్వే ఆలస్యంపై కలెక్టర్ ఆగ్రహం

సర్వర్ సమస్య ఉన్నదన్న సిబ్బంది

మారుమూల ప్రాంతాల్లో లేదుకదా?

అన్న సిక్తాపట్నాయక్ 6

గ్రామీణ క్రీడాకారులు

జాతీయ స్థాయికి ఎదగాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, అరుణిధ్‌రెడ్డి

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను శనివారం రెండో రోజు ఆయన జడ్చర్ల ఎమ్మెల్యే అరునిధ్ రెడ్డి, మునిసిల్ ఛైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం వేదికావటం సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం కల్పించలేదన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఏర్పాడిన తరువాత క్రీడలకు అధిక బడ్జెట్‌ను సీఎం రేవంత్‌రెడ్డి కేటాయించారని గుర్తుచేశారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ప్రతీ నియోజవర్గంలో మినీ స్టేడియాలను నిర్మించి, ప్రభుత్వం క్రీడాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో శ్రీనివాస్, టీపీసీసీ కార్యదర్శి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, జిల్లా కబడ్డీ సంఘం ప్రధాన కార్యదర్శి కురుమూర్తిగౌడ్, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శారదాబాయి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హోరాహోరీగా కబడ్డీ టోర్నీ..

సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. శనివారం పురుషుల విభాగంలో మహబూబ్‌నగర్ జట్టు మెదక్‌పై 35-22స్కోర్ తేడాతో గెలుపొందగా, వనపర్తి యదాద్రి భువనగిరిపై 37-10, నారాయణపేట సిరిసిల్లపై 33-10 తేడాతో గెలిచింది. కొత్తగూడెం జట్టు హన్మకొండపై 34-25, సిద్దిపేట జగిత్యాలపై 36-11, హైదరాబాద్ సంగారెడ్డిపై 26-10, మంచిర్యాల వరంగల్‌పై 27-20, యాదాద్రి భువనగిరి మెదక్‌పై 38-25, ములుగు మహబూబ్‌నగర్‌పై 31-20, రంగారెడ్డి భూపాలపల్లిపై 37-19, గద్వాల ఆసిఫాబాద్‌పై 25-16, నాగర్‌కర్నూల్ సిద్దిపేటపై 18-13, వనపర్తి ములుగుపై 25-8 తేడాతో గెలుపొందాయి. మహిళా విభాగంలో నారాయణపేట జట్టు ఆసిఫాబాద్‌పై 33-19 తేడాతో గెలుపొందగా, నాగర్‌కర్నూల్ పెద్దపల్లిపై 27-03, మరో మ్యాచ్‌లో సంగారెడ్డిపై 40-07 గెలిచింది. వనపర్తి జట్టు మంచిర్యాలపై 35-18, వికారాబాద్ మెదక్‌పై 52-18 తేడాతో గెలిచాయి.

32 జట్లు నాకౌట్‌కు

పోటీల్లో 16 పురుష, 16 మహిళల జట్లు నాకౌట్‌కు చేరాయి. అందులో ఉమ్మడి జిల్లాకు సంబంధించి పురుషుల విభాగంలో నారాయణపేట, నాగర్‌కర్నూల్, గద్వాల, వనపర్తి జట్లు, మహిళల విభాగంలో మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, నాగర్‌కర్నూల్, గద్వాల జట్లు ఉన్నాయి.

సీఎం మాస్కులు ధరించి ఆందోళన



సీఎం చిత్ర పటాల మాస్కులు ధరించి నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు సమ్మెలో భాగంగా 19వ రోజు శనివారం సీఎం రేవంత్‌రెడ్డి మాస్కులు ధరించి ఆందోళన చేశారు. ఉద్యోగుల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి, వినతి పత్రం అందించినట్లు తెలిపారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో కూడా మాట్లాడినట్లు చెప్పారు. అందుకు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఈ నెల 30న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఉందని, ఆ సమావేశంలో మీ సమస్యలపై మాట్లాడతామని హామీ ఇచ్చారని చెప్పారు.

సర్వే ఆలస్యంపై కలెక్టర్ ఆగ్రహం



ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఆలస్యంపై మునిసిపల్ కమిషనర్‌తో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, డిసెంబర్ 28 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట మునిసిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే వెనుకబడటంపై కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. శనివారం ఆమె పట్టణంలోని ఏడు, ఎనిమిది వార్డులలో సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఎనిమిదో వార్డులో పరిశీలనకు వెళ్లిన కలెక్టర్ సర్వే ఎందుకు వేగవంతంగా చేయడం లేదని ప్రశ్నించారు. సర్వర్ సమస్య ఉందని చెప్పడంతో అసహనం వ్యక్తం చేశారు. మాగనూరు, కృష్ణ వంటి మారుమూల ప్రాంతాల్లో సమస్య లేదు కదా? అని ప్రశ్నించారు. మునిసిపాలిటీల పరిధిలో ఉదయం ఆరు గంటల నుంచే సర్వే ప్రారంభించాలన్నారు. నారాయణపేట మునిసిపాలిటీ పరిధిలో సర్వే ప్రక్రియ నత్తనడకన సాగుతుంటే ఏం చేస్తున్నారని కమిషనర్ సునీతను నిలదీశారు. నిర్లక్ష్యపు సిబ్బందికి మెమోలు జారీ చేయాలన్నారు. ఏడో వార్డులో కేవలం 20 శాతమే సర్వే పూర్తికావడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం రోజు సైతం సర్వే చేయాలన్నారు. రెండు రోజుల్లో నూటికి నూరు శాతం సర్వే పూర్తి కావాలని ఆదేశించారు.

ఈవీఎం గోదాం పరిశీలన..

జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఈవీఎం గోదాంను కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం పరిశీలించారు. అంతకు ముందు గోదాంను అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో తెరిచారు. గోదాంలో సీసీ కెమెరాలు పని చేస్తున్నాయా లేదా? అని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బ్యాలెట్ బాక్సులు, వీవీ ప్యాట్ల సంఖ్యపై ఆరా తీశారు. కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్‌షాలం, ఆర్డీవో రాంచందర్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఉన్నారు.



కోస్గిలో నిర్వహించిన సన్నాహక సభలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి (ఫైల్)



మహబూబ్‌నగర్ ప్రచార సభలో పాల్గొన్న బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ (ఫైల్)

ఎన్నికల జోరు.. హామీల హోరు

ఆంధ్రజ్యోతి రౌండప్ 2024

(మొదటి పేజీ తరువాయి)

గెలుపు తథ్యమేనని భావించారు. కానీ సంఖ్యాపరంగా అప్పటికే బలంగా ఉన్న బీఆర్‌ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. గోవా, కర్ణాటక, హైదరాబాద్‌లో క్యాంపులు, ఓటర్లకు భారీగా ముడుపులు, కౌంటింగ్ వాయిదాలు నడుమ బీఆర్‌ఎస్‌ను విజయం వరించింది. అసెంబ్లీ ఎన్నికల్లో చతికిలపడిన తర్వాత ఈ గెలుపు ఆ పార్టీ శ్రేణుల్లో స్థైర్యాన్ని నింపిందని చెప్పవచ్చు.

పార్లమెంట్ హోరాహోరీ..

ఈ ఏడాది ప్రథమార్థంలోనే పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. ఉమ్మడి జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాల్లో ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగింది. అప్పటికే అసెంబ్లీ గెలుపుతో జోష్‌లో ఉన్న కాంగ్రెస్ రెండు స్థానాలను కైవసం చేసుకోవాలని ప్రయత్నించింది. సీఎం రేవంత్‌రెడ్డి కూడా సొంత జిల్లాలో అభ్యర్థుల గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఆయన రెండు పార్లమెంటుల పరిధిలో ఏకంగా పదిసార్లు పర్యటించగా, ఒకసారి రాహుల్‌గాంధీ హాజరయ్యారు. నోటిఫికేషన్ విడుదలయ్యే రోజు నాగర్‌కర్నూల్‌లో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, నారాయణపేట ప్రచార సభలోనూ పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు ప్రచారాన్ని వేడెక్కించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్‌లో ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్య జరుగగా, బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ఆ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నిక ఓటమి, పార్లమెంట్ స్థానాన్ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి కొంత మైనస్ అయ్యింది. నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌లో మాత్రం త్రిముఖ పోటీ నెలకొంది. అయినప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి భారీ మెజారిటీతో గెలుపొందారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ఎఫర్ట్‌ను బీజేపీ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పెట్టింది. అసెంబ్లీతో పోల్చితే తన ఓటుబ్యాంకును గణనీయంగా పెంచుకుంది. ఇక బీఆర్‌ఎస్ రెండు సిట్టింగు స్థానాల్లో ఓటమి చెంది, ఓటు బ్యాంకును భారీగా కోల్పోయింది. ఈ ఏడాది జరగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేదు. అయితే స్థానిక సంస్థల్లో అత్యధిక స్థానాలు గెలుచుకునేందుకు బీజేపీ సభ్యత్వ నమోదు డ్రైవ్‌ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. మిగతా పార్టీలు మాత్రం పార్టీ నిర్మాణంపై దృష్టి సారించలేదు. వ్యక్తి కేంద్రంగానే రాజకీయాలు చేస్తుండటంతో పార్టీ బలోపేతంపై చర్చ చేయడం లేదు. పలు నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌లో వర్గపోరుతో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

గ్యారెంటీల అమలుపై ఫోకస్..

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై ఫోకస్ పెట్టింది. అదే సమయంలో బీజేపీ, బీఆర్‌ఎస్‌లు గ్యారెంటీల అమలులో ఏర్పడుతున్న ఇబ్బందులు, అమలు కానీ హామీలపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రయత్నం చేశాయని చెప్పొచ్చు. 2023లోనే ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంపు అమలు చేశారు. ఈ సంవత్సరం ప్రథమార్థంలో 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు, రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేసింది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎన్నికల కోడ్ వల్ల కొంత ఆలస్యమైనా.. తర్వాత నుంచి పథకాలు అమలవుతున్నాయి. ఇక ద్వితియార్థంలో కీలకమైన రుణమాఫీ ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటివరకు రూ. రెండు లక్షలలోపు రుణాలు మాఫీ చేయగా, మాఫీ విషయంలో అధికార, విపక్షాల మధ్య రాజకీయ రగడ నెలకొంది. మాఫీ సరిగా చేయలేదని బీఆర్‌ఎస్ వనపర్తిలో రైతాంగ సదస్సు పేరుతో మాజీ మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో సభను నిర్వహించింది. అయితే రైతు భరోసా పథకాన్ని అమలు చేయకపోవడం కాంగ్రెస్‌కు కొంత మైనస్‌గా మారింది. అలాగే మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్ల పెంపు, రేషన్ కార్డుల జారీని అమలు చేయకపోవడంతో ప్రజల నుంచి కొంత నిరసన ఎదురవుతుందని చెప్పొచ్చు. రెండు మెడికల్ కాలేజీలకు అనుమతులు, పాలమూరుకు ఇంజనీరింగ్, లా కాలేజీ, కొడంగల్‌కు ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు మంజూరయ్యాయి. అలాగే ప్రతీ నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరైనా.. ఇప్పటివరకు నిర్మాణం దిశగా అడుగులు పడలేదు. నారాయణపేట- మక్తల్- కొడంగల్ నియోజకవర్గాల చిరకాల వాంఛ అయిన ఎత్తిపోతల పథకం మంజూరు కావడం, టెండర్లు కూడా పూర్తి కావడం ఆ ప్రాంతాల ప్రజలకు సంతోషం కలిగించిందని చెప్పవచ్చు.

లక్ష్యం వంద శాతం

- పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
- ఆకలితో విద్యార్థుల హాజరు
- అల్పాహారం అందించాలంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు

అయిజ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో గతేడాది 81.38 ఉత్తీర్ణత శాతంతో రాష్ట్రంలో 32వ స్థానంలో నిలిచింది. ప్రభుత్వ పాఠశాలల నుంచి వంద శాతం ఉత్తీర్ణత సాధించింది రెండు పాఠశాలలు మాత్రమే. దీనిని దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ అధికారులు ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 95 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదివే విద్యార్థులు 6,200 మంది ఉన్నారు. ఈ ఏడాది నవంబరు 1వ తేదీ నుంచి ప్రత్యేక తరగతులు ప్రారంభించారు. డిసెంబరు చివరి వరకు సాయంత్రం ఒక పూట మాత్రమే తరగతులు నిర్వహించనున్నారు. జనవరి నుంచి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు విద్యాధికారులు తెలిపారు.

గతేడాది మాదిరిగా అల్పాహారం అందించాలి

ప్రత్యేక తరగతులు సాయంత్ర 4-15 నిమిషాల నుంచి 5-15 నిమిషాల వరకు నిర్వహిస్తున్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు ప్రత్యేక తరగతుల సమయంలో ఆకలితో ఇబ్బంది పడుతున్నారు. ఉదయం ఇంటి దగ్గర సమయానికి వంట కాకపోతే తినకుండానే వస్తున్నారు. తిని వచ్చినా ప్రత్యేక తరగతులు ముగించుకుని తిరిగి తమ గ్రామాలకు వెళ్లే వరకు రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల సమయం అవుతోంది. గతంలో స్నాక్స్ కింద ప్రభుత్వ పాఠశాలల్లో సాయంత్రం వేళ, బిస్కట్స్, ఉప్మా, ఉగ్గాని, తృణధాన్యాలు అందించేవారు. ప్రస్తుతం గతేడాది మాదిరిగానే అల్పాహారం అందించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం..

విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వారి నుంచి అనుమతి వచ్చిన వెంటనే ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు అల్పాహారం అందిస్తాం.

\- మహ్మద్ అబ్దుల్ ఘనీ, ఇన్‌చార్జి డీఈవో

ముమ్మరంగా చెరకు కోతలు



పంట పంట పొలాల్లోనే గుడారాలు వేసుకున్న ఇతర రాష్ట్రాల కూలీలు

అమరచింత, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): చెరకు కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. నెల రోజులుగా కోత పనుల్లో నిమగ్నమయ్యారు. స్థానికంగా కూలీల కొరత ఏర్పడటంతో పక్క రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకువస్తున్నారు. ఈ సీజన్‌లో కృష్ణవేణి షుగర్‌ఫ్యాక్టరీ పరిధిలో ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఆరువేల ఎకరాల్లో రైతులు చెరకు సాగు చేశారు. ఇందుకు గాను సుమారు ఫ్యాక్టరీ పరిధి గ్రామాల్లో రెండు లక్షల టన్నుల దిగుబడి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఫిబ్రవరి చివరి నాటికి కోతలు పూర్తి అయితే ఈ లక్ష్యం చేరే అవకాశం ఉంది. అధికారుల అంచనా ప్రకారం ఫ్యాక్టరీకి సుమారు రెండు లక్షల టన్నుల దిగుబడి రానున్నది. అంతేకాక ఈ ఫ్యాక్టరీకి జహీరాబాద్ ప్రాంతం నుంచి రోజు వెయ్యి టన్నుల చెరకు వస్తోంది.

ఇతర ప్రాంతాల నుంచి కూలీలు

చెరకు కోతలకోసం ఫ్యాక్టరీ యాజమాన్యం ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర నుంచి కూలీలను తీసుకు వచ్చారు. మహారాష్ట్ర నుంచి 36 బ్యాచ్‌లు, ఆంధ్రప్రదేశ్ నుంచి 44 బ్యాచ్‌లు కూలీలు వచ్చారు. ఒక్కొక్క బ్యాచ్‌లో 20 నుంచి 24 మంది కూలీలు ఉంటారు. టన్ను చెరకు కట్టింగ్‌కు రూ.674 కూలీ చెల్లిస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే కూలీలు పొలాల వద్ద గుడారాలు వేసుకొని అక్కడే ఉంటున్నారు.

మద్దతు ధరపై పెరుగుతున్న డిమాండ్

చెరకు పరిశ్రమ విజయవంతంగా నడవాలి అంటే చెరకు రైతులకు మద్దతు ధరను పెంచాలని ఇటు రైతుల నుంచి డిమాండ్ పెరుగుతోంది. ప్రస్తుతం ఫ్యాక్టరీ యాజమాన్యం టన్ను చెరకుకు రూ.3,366 చెల్లిస్తోంది. రైతులు, సంఘం నాయకులు మాత్రం టన్నుకు రూ.4,250 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. చెరకు సాగు పెరగాలంటే మద్దతు ధర పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

మద్దతు ధర టన్నుకు రూ.4,250 ఇవ్వాలి



చెరకు సాగు విస్తీర్ణం మరింత పెరగాలంటే టన్ను చెరకుకు మద్దతు ధర రూ.4,250 ఇవ్వాలి. అప్పుడే పరిశ్రమకు కావాల్సిన చెరుకు అందుతుంది. యాజమాన్యం ఆ దిశగా ఆలోచించాలి.

\- కే రాజన్న, కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు

తెలంగాణలో పని దొరుకుతుంది



ఆంధ్రప్రదేశ్ ఎర్రగొండు పాలెం నుంచి పొట్ట చేత పట్టుకొని పని కోసం ఇక్కడికి వచ్చాం. తెలంగాణలో చెరకు ఫ్యాక్టరీ ఉన్నందుకు మూడు నెలలు ఇక్కడే పని దొరుకుతుంది.

\- తిరుమలమ్మ , కూలీ, ఎర్రగొండుపాలెం , ఆంధ్రప్రదేశ్

ప్రతీ ఏడాది వస్తాం



పని కోసం మహారాష్ట్ర కూలీలతో పాటు ఆంధ్ర నుంచి ప్రతీ ఏడాది ఇక్కడికి వస్తుంటాం. మేస్త్రీ సహకారంతో కుటుంబ సమేతంగా ఇక్కడికి వచ్చి కోతలు పూర్తి అయ్యే వరకు ఇక్కడే గుడారాలు వేసుకుని పని చేస్తాం.

\- దాసు, కూలీ, ఎర్రగొండు పాలెం

ఉమామహేశ్వరంలో

అరుదైన ఉడుతలు

- వందల సంవత్సరాల నాటి వృక్షాలపై దర్శనం ఇస్తున్న వైనం
- పర్యాటకులను, భక్తులను ఆకట్టుకుంటున్న బెట్టు ఉడతలు

అచ్చంపేట, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : నల్లమల అభయారణ్యం ఎన్నో పక్షులకు, వన్యమృగాలకు, జీవరాశులకు నెలవు. నల్లమల కొండలలో కొలువైన ఉమామహేశ్వర క్షేత్రంలోని కొండమామిడి చెట్టుపై ఒక అరుదైన ఉడుత నిత్యం భక్తులకు దర్శమిస్తూ ఎంతో ఆకట్టుకుంటోంది. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో వేయి అడుగుల ఎత్తులో కొలువైన ఉమామహేశ్వరుని ఆలయ ప్రాంగణంలో వందల సంవత్సరాల నాటి కొండమామిడి వృక్షంపైన అరుదైన బెట్టు జాతికి చెందిన ఉడతలు పదిహేనేళ్లుగా సంచరిస్తూ భక్తులకు దర్శనమిస్తున్నాయి. ఇవే కాకుండా ఎన్నో రకాల పక్షులు ఈ క్షేత్రంలో ఉన్నట్లు సెంట్రల్ బడ్స్ యునివర్సిటీకి చెందిన విద్యార్థులు గుర్తించినట్లు ఆలయ ప్రధాన పూజారి వీరయ్య శాస్త్రీ పేర్కొన్నారు. కాకతీయుల నాటి ఈ మహావృక్షంపై బెట్టు ఉడతలు తిరుగుతూ ఉంటాయని, వాటికి పండ్లు, ఫలాలు అందిస్తే కిందకు వచ్చి తీసుకెళుతుంటాయని తెలిపారు. వాటి సహజత్వాన్ని పోకుండా ఉడికిన ఆహార పదార్థాలు అందించకుండా తగుచర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ పూజారులు పేర్కొన్నారు.



ఉమామహేశ్వరంలో కనిపించిన బెట్టు జాతికి చెందిన ఉడత

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

\- కలెక్టరేట్ ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

నాగర్‌కర్నూల్‌టౌన్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన జనాభాకు అనుగుణంగా తీసుకున్న 13,500 మంది కార్మికుల పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయకుండా నిర్ణయించిన వేతనాల కంటే తక్కువ చెల్లిస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న 60వేల గ్రామ పంచాయతీ కార్మికుల పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసి పెండింగ్ వేతనాలను చెల్లించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, కోశాధికారి అశోక్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు రాములు, బాలస్వామి, నాయకులు కృష్ణయ్య, వెంకటయ్య, రామకృష్ణ, తిరుపతయ్య, వెంకటస్వామి, చిట్టెమ్మ, కృష్ణవేణి, అలివేల తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు

తపాలా బీమా తీసుకోవాలి



డివిజన్ పర్యవేక్షకుడు భూమన్నను సత్కరిస్తున్న తపాలా సిబ్బంది

పెద్దకొత్తపల్లి, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): అర్హత ఉన్న ప్రతీ ఒక్కరు తపాలా బీమా తీసుకోవాలని వనపర్తి డివిజన్ తపాలా పర్యవేక్షకులు భూమన్న అన్నారు. శనివారం మండలంలోని [illegible] తపాలా కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా శాఖ ద్వారా జీవిత బీమా, ప్రమాద బీమా అందిస్తున్నామన్నారు. కేవలం రూ. 599 చెల్లించి పది లక్షలు ప్రమాద బీమా పాలసీ పొంద వచ్చన్నారు. ప్రతీ మహిళా పొదుపు అలవాటు చేసుకోవాలని సూచించారు. ఇంటింటికీ తపాలా పొదుపు పథకాలు ప్రభుత్వం సంక్షేమ పథకాలు తపాలా ద్వారా అందిస్తున్నామన్నారు. అనంతరం డివిజన్ పర్యవేక్షకులు భూమన్నను తపాలా సిబ్బంది గోపాల్‌రావు, భవానిగౌడ్ శాలువాతో సత్కరించారు.

మామిడి సాగు ఎగుమతులపై శిక్షణ



మామిడి రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా ఉద్యానశాఖ అధికారి జగన్

పెద్దకొత్తపల్లి, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం కల్వకోలు గ్రామంలో శనివారం జిల్లా ఉద్యాన శాఖ, ఏపీఈడీఏ ఆధ్వర్యంలో రైతులకు మామిడి సాగు, పంట నిర్వహణ, ఎగుమతులు, యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రభుత్వం క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రో గ్రాంలో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను ఎంపిక చేసిందని ఉద్యానశాఖ జిల్లా అధికారి జగన్ తెలిపారు. ఉమ్మడి జిల్లాలో సుమారుగా 57వేల ఎకరాలలో మామిడి తోటలు సాగు అవుతున్నట్లు వెల్లడించారు. దేశ వ్యాప్తంగా 53 ఉద్యాన క్లస్టర్లను గుర్తించగా పైలట్ బేసిస్‌లో మహబూబ్‌నగర్ జిల్లాను ఎంపిక చేసుకొని ఈ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. జిల్లాలో కొల్లాపూర్ మామిడి సురభి వంశస్థుల నుంచి నేటి వరకు దేశ విదేశాలలో ప్రఖ్యాతిగాంచిందని, ఈ మామిడి ఎగుమతిని పెంచే విధంగా నాణ్యత ప్రమాణాలు పెంచడానికి రైతులు నెలావారీగా తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులైన కొమ్మ కత్తిరింపుల తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువుల యాజమాన్యం, చీడపీడల నివారణ, నీటి యాజమాన్యం తదితర జాగ్రత్తలను ఆయన రైతులకు వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ హార్టికల్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏజీఎం నర్సయ్య, ఎస్‌ఐపీహెచ్‌ఎం శాస్త్రవేత్త జ్యోతి, ఏపీఈడీఏ భాష, కొల్లాపూర్ డివిజన్ ఉద్యాన అధికారి ఎం.లక్ష్మణ్, పెద్దకొత్తపల్లి అగ్రికల్చర్ ఆఫీసర్ శిరీష, ఏఈవో సుధ, అజయ్, రైతులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

క్రిమిసంహారక మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

వనపర్తి రూరల్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : క్రిమిసంహారక మం దు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘ టన వనపర్తి మండల ప రిధిలోని రాజపేట గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ జలంధ ర్‌రెడ్డి వివరాల మేరకు.. అదే గ్రామానికి చెందిన రాఘవేం దర్ (30) ఆరోగ్య పరిస్థితి బాగా లేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. విష యం తెలుసుకున్న భార్య అంజనమ్మ హుటాహుటిన జిల్లా దవాఖా నాకు తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారిం చారని ఆయన తెలిపారు. భార్య అంజనమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చిరుత దాడిలో కోడెదూడ మృతి

దోమలపెంట, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): అమ్రాబాద్ అభయారణ్యం దోమలపెంట రేంజ్ వటువర్లపల్లి గ్రామ సమీపంలో చిరుత దాడిలో కోడెదూడ మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఫారెస్టు బీట్ ఆఫీసర్ శిల్ప తెలిపిన వివరాల ప్రకారం.. వటువర్లపల్లి గ్రామానికి చెందిన సబ్బాని లక్ష్మిదేవికి చెందిన పశువులను మేత కోసం గ్రామ సమీపంలో అటవీ ప్రాంతానికి తోలడం జరిగింది. సాయంత్రానికి కోడెదూడ ఇంటికి తిరిగి రాకపోవడంతో శనివారం అటవీ ప్రాంతంలో వెతకగా వందర ప్రాంతంలో చిరుత పులి దాడి చేసి చంపి తిన్నట్లు గుర్తించామని ఫారెస్టు బీట్ ఆఫీసర్ పేర్కొన్నారు. కోడె దూడను చంపింది పెద్ద పులా, లేక చిరుతనా అన్ని నిర్ధారించేందుకు ఘటన స్థలంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, మృతి చెందిన కోడెదూడ విలువ రూ. 25 వేలు ఉంటుందన్నారు. పంచనామా రిపోర్టును తమ శాఖ ఉన్నాతాధికారులకు పంపనున్నట్లు ఆమె పేర్కొన్నారు.


అప్పు విషయంలో ఘర్షణ

- ముగ్గురికి తీవ్ర గాయాలు.. ఒకరి పరిస్థితి విషమం

గద్వాల(మల్దకల్) డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి) మల్దకల్ మండల పరిధిలోని పావనపల్లిలో శనివారం ఇరు వర్గాల మధ్య అప్పు తీర్చే విషయంలో ఘర్షణ చోటు చేసుకోగా, ముగ్గురికి తీవ్ర గాయాలు అ య్యాయి. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఎస్సై నందీకర్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తిమ్మ ప్ప మూడేళ్ల క్రితం రాజప్ప వద్ద రూ.30వేల అప్పు తీసుకున్నాడు. అప్పులు ఎక్కువ కావడంతో ఆయన మనస్తాపంతో మృతి చెందాడు. అయితే ఆ అప్పును తీర్చాలని తిమ్మప్ప సోదరుడైన పరుశరాముడిని రాజప్ప అడుగుతూ వస్తున్నాడు. శనివారం ఉదయం ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో రాజప్ప, ఆంజనే యులు, బీసన్నలు పరుశరాముడి కుటుంబంపై దాడి చేశారు. ఘర్ష ణను అడ్డుకోబోయిన భార్య పుణ్యవతి, తల్లి సరోజమ్మలపై కూడా దాడి చేశారు. ముగ్గురికి గాయాలు కావడంతో వారిని గద్వాల ఏరి యా ఆసుపత్రికి తరలించారు. ఇందులో సరోజమ్మ పరస్థితి విష మంగా ఉంది. బాధితుడి ఫిర్యాదు మేరకు ముగ్గురితో పాటు మరి కొంతమందిపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నిషేధిత అలివి వలలతో వేట

- పోలీసుల దాడి- ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు


అలివి వలలు

చిన్నంబావి, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): వనపర్తి జిల్లా మండ ల పరిధిలోని వెల్టూరు గ్రామంలో శివారు లో కృష్ణానది తీర ప్రాంతం లో అలివి వలల వేట కొన సాగుతున్నదన్న సమాచా రం మేరకు శనివారం తెల్ల వారు జామున ఎస్సై జగ న్మోహన్ పోలీసులతో దాడు లు నిర్వహించారు. కొందరు జాలర్లు చినచిన్న చేపలను సైతం నిషేధిత అలివి వల తో వేటాడుతుండడం చట్ట రీత్యా నేరమని ఎస్సై అ న్నారు. అలివి వలలపై ని ర్వహించిన దాడుల్లో వెల్టూరు గ్రా మానికి చెందిన పల్లె శివ, జాలర్ కోటేశ్వర్ రావులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం మండల పరిధిలోని కృష్ణానది తీరంలో ఎవరైనా నిషేధిత అలివి వలలతో చేపల వేట కొనసాగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తా మని హెచ్చరించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గద్వాల(మల్దకల్) డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామానికి చెందిన నడిపి వెంకటన్న(60) అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై నందీకర్ తెలిపారు. ఈ విషయంపై ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. నడిపి వెంక టన్న అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరాడని, ఆయనకు ఇద్దరు భార్యలు ఉండగా పెద్ద భార్య మాణిక్యమ్మ కొంత కాలంగా దూరంగా ఉండటంతో రెండవ పెళ్లి చేసుకున్నాడు. ఇప్పుడు ఆస్తి విషయంలో పెద్ద భార్య ఘర్షణ పడుతూ.. కోర్టులో దావా వేసిందని వివరించారు. చికిత్స పొందుతూ మృతి చెందిన వెంకటన్న అంత్యక్రి యలకు కూడా బంధువులు పెద్ద భార్యను అనుమతించకపోవడంతో ఆమె తన భర్తను కొట్టి చంపారనే తప్పుడు సమాచారం ఇస్తుందని వివరించారు.

ఇసుక టిప్పర్, ట్రాక్టర్ పట్టివేత

జడ్చర్ల, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): జడ్చర్ల మండలంలోని ఉదండాపూర్ సమీపంలో శనివారం ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్మా ణం ప్రాంతంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక టిప్పర్‌ను పట్టుకున్నట్లు జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపారు. జడ్చర్ల మండలం కు ర్వగడ్డపల్లి సమీపంలో ఫిల్టర్ ఇసుకను తయారు చేస్తున్న ఇంజన్‌తో పాటు ఎక్స్‌కవేటర్, ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు సీఐ ఆదిరెడ్డి తెలిపారు. పట్టుకున్న వాహనాలను జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌కు తరలించి, కేసులు నమోదు చేసినట్లు సీఐ ఆదిరెడ్డి తెలిపారు.

జానంపేట శివారులో రెండు ఇసుక ట్రాక్టర్లు..

మూసాపేట, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జానం పేట శివారు తాళ్లగడ్డ పెద్దవాగు నుంచి శనివారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్‌లను పట్టుకున్నట్లు మూసాపేట హెడ్‌కాని స్టేబుల్ శివారెడ్డి తెలిపారు. అనుమతి లేకుండా రెండు ట్రాక్టర్లు ఇసుకలోడుతో గంగారం చెరువుకట్ట నుంచి వెళ్తుండగా పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. ట్రాక్టరను వదిలేసి డ్రైవర్లు పారిపోగా వాటిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

మండలంలోని కొమిరెడ్డిపల్లి పెద్దవాగులో శనివారం మినీ డీసీఎంలో అక్రమంగా ఇసుకను నింపుతుండగా పోలీసులు పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ శివారెడ్డి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

అలంపూరుచౌరస్తా, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండల కేంద్రంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. స్థానికు లు, బాధితులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని చిన్నఆముదాలపాడు గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఏపీలోని టీజీ ఫ్యాక్టరీలోకి రోజువారి ఉపాధి కూలీకి వెళ్లి వచ్చేవారు. రోజులాగే పని ముగించుకుని వస్తుండగా ఉండవల్లి గ్రామ శివారులో ఎదురు గా వేగంగా వస్తున్న ఓ కారు వీరి ఆటోను ఢీకొంది. దీంతో ఆటోలో ఉన్న బోయ శ్రీరాములు, దేవారెడ్డి, నారాయణరెడ్డి, సుధాకర్‌లకు గాయాలయ్యాయి. వీరిని కర్నూలు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో తరలించారు.

ప్రయాణ కష్టాలు

- మదనాపురం రైల్వే గేటు వద్ద అవస్థలు
- ఆర్వోబీ నిర్మించాలంటున్న ప్రయాణికులు


మదనాపురంలో రైల్వే గేటు వద్ద నిలిచిన వాహనాలు

మదనాపురం, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రం లోని రైల్వేగేటు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి లేక ప్ర యాణికులు నిత్యం కష్టాలు ఎదుర్కొంటున్నారు. రైల్వేగేటు ఆత్మకూర్, వనపర్తి, ప్రధాన రహదారి మీదనే ఉండటం వలన ప్రతీ రోజు వాహన రద్దీ ఉంటుంది. ఆర్వోబీ లేకపోవడంతో రైలు వచ్చి నప్పుడల్లా గేటు వేస్తున్నారు. గేటు తెరవడానికి 20 నిమిషాలు ఒక్కో సారి రైలు క్రాసింగ్ ఉన్నప్పుడు అ రగంట కూడా పడుతుంది. దీంతో వాహనాలు అధిక సంఖ్యలో ఆగు తున్నాయి. రైల్వేగేటు తెరిచినప్పు డు తొందరగా పోవాలన్న ఉద్దేశం తో వాహనాలను వేగంగా నడిపిన ప్పుడు ప్రమాదాలు చోటు చేసు కుంటున్నాయి. ఒక్కోసారి ఈ ట్రా ఫిక్‌లో అంబులెన్స్‌లు చిక్కుకుపో యి రోగులను సకాలంలో ఆసుప త్రికి తీసుకెళ్లలేక పోతున్నాయి. ఇ ప్పటికే సికింద్రాబాద్ నుం చి మహబూబ్‌నగర్ వరకు రైల్వే డబుల్ లైన్ పనులు పూర్తయ్యాయి. మహ బూబ్‌నగర్ నుంచి డోన్ వరకు పనులను మొద లు పెట్టారు. ఇక పనులు పూర్తయితే రైళ్ల సంఖ్య మరింత పెరిగి ప్రయాణికులకు చాలా ఆటంకాలు ఏర్పడుతాయి. ఎన్నికలు వచ్చినప్పు డు ప్రతీసారి నాయకులు ఆర్వోబీ నిర్మిస్తామని చెప్పి గెలిచిన తరువాత మరవడం అలవాటుగా మారింది. మండలంలోని కొన్నూరు, నెల్విడి ద గ్గర అండర్‌పాస్ బ్రిడ్జిలు ఏర్పాటు చేశారు. రా మన్‌పాడు దగ్గర ఈ మధ్యనే పనులు ప్రారం భించారు. అక్కడ రైల్వే లై న్ ఎత్తు ఉం డడం వలన అండర్‌పాస్ చేయడాని కి వీలు పడింది. మదనాపు రం దగ్గర ఉన్న రైల్వే లైన్ కిందికి ఉండటంతో కచ్చితంగా రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని రైల్వే అధికారులు అంచనా వేశారు. పనులు ఎప్పుడు మొదలు పెడుతారో మా క ష్టాలు ఎప్పుడు తీరుతాయో నని ప్రయాణికులు వేచి చూ స్తున్నారు.


రైల్వే గేటు తెరిచినప్పుడు ఎదురెదురుగా వస్తున్న వాహనాలు

ప్రయాణం ఆలస్యమవుతోంది..



ఇతర ప్రాంతాలకు రైల్వేగేట్ మార్గంలో వెళ్లినప్పుడు ప్రయాణం ఆలస్యమవుతున్నది. దానికి కారణం రైల్వే గేటు వేయడమే. గేటు తెరవడానికి 20 నిమిషాల సమయం పడుతుంది. వనపర్తి, ఆత్మకూర్ ప్రధాన రహదారి కావడంతో వాహనాలు బారులు కడుతున్నాయి. అధికారులు ప్రయాణికుల కష్టాలను తెలుసుకుని ఆర్వోబీ నిర్మించాలి.

\- రామకృష్ణ మదనాపురం

ఉద్యోగులకు మరింత కష్టం



ఉద్యోగస్తులు డ్యూటీలకు వెళ్లినప్పుడు రైల్వే గేటు పడడం వలన ఆఫీసులకు వెళ్లడానికి ఆలస్యమవు తుంది. దీని వలన అనుకున్న సమయం కంటే గంట ముందుగా బయలు దేరుతున్నాం. అలాగే స్కూలు బస్సులు కూడా ఆలస్యమై విద్యార్థులు పాఠశాలలకు లేటుగా వెళ్తున్నారు.

\- దేనా టీచర్, నర్సింగాపురం

డిండి ఎత్తిపోతల ప్రతిపాదనకు వ్యతిరేకంగా పోరాడాలి

● పాలమూరు అధ్యయన వేదిక

పాలమూరు, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పాలమూరు-డిండి ఎత్తిపోతల ప్రతిపాదనకు వ్యతిరేకంగా పో రాటం చేయాలని ప్రజలకు పాలమూరు అధ్య యన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం.రాఘ వాచారి, జి.వెంకట్‌గౌడ్, ఎ.తిమ్మప్ప, కె.వెంకటేశ్వ ర్లు, ఎం.డి.ఇక్బాల్‌పాషా, ఎం.వెంకట్రాములు, కె.ర వీంద్రనాథ్‌లు పేర్కొన్నారు. వారు శనివారం ఒక ప్రకటన విడుదల చేసి పలు విషయాలు తెలి పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ పథకాన్ని జూరాల ప్రాజెక్టు నుంచి నీటిని తీ సుకునే స్థలాన్ని శ్రీశైలం ప్రాజెక్టులోకి మార్చినప్ప టి నుంచి.... మహబూబ్‌నగర్-రంగారెడ్డి జిల్లాలకు దక్కుతోందనే నీటిని అక్రమంగా ఉమ్మడి నల్లగొం డ జిల్లాకు తరలించటానికి అనేక తప్పుడు ప్రతిపా దనలు ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు. ఈ దుర్మార్గం జరగకుండా మనం అందరిని కలు పుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు చే శామని తెలిపారు. అప్పటి అధికార పార్టీ పోరా టం తీవ్రతను గుర్తించక తప్పలేదని పేర్కొన్నారు.

అప్పటి మంత్రి జూపల్లి కృష్ణారావు లెటర్ హెడ్ మీద జిల్లా అధికార పక్ష ప్రజాప్రతినిధులు 14మంది ముఖ్యమంత్రికి లేఖ రాశారు.. ఆ లేఖలో మన జిల్లాకు జరిగే నష్టాన్నివివరించారు. కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసెంబ్లీలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాల మూరు-డిండి ప్రతిపాదన అమలు చేయడం లేద ని ప్రకటించారు. అనేక పోరాటాల ఫలితంగా ఈ ప్రకటన వెలువడిందని తెలిపారు. మహబూబ్‌న గర్ జిల్లా సాగునీటి సమస్య పరిష్కారానికి గత ప్రభుత్వం కృషి చేయలేదని, ఆ ప్రభుత్వాన్ని ఇంటి కి పంపి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువ చ్చారని తెలిపారు. ఇప్పటి ప్రభుత్వం ఏర్పడి ఏడా ది గడిచినా ఏమి చేయలేదన్నారు. జిల్లా సహజ వనరుల తరలింపు పెరిగిపోయిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో వ్యతిరేకించిన పాల మూరు-డిండి లిఫ్ట్ పథకాన్ని మళ్లీ ముందుకు తీ సుకువచ్చారు. ఆనాడు 14 నియోజకవర్గాల్లో వే లాది మంది ప్రజలతో కలిసి ధర్నాలు చేసిన సంగ తి చాలా సౌకర్యంగా గాలికి వదిలేశారు. అప్పటి మంత్రి జూపల్లి కృష్ణారావు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ లో మంత్రిగా ఉన్నారు. అప్పటి ప్రతిపక్ష శాసన సభ్యుడు వనపర్తిలో ధర్నా శిబిరాన్ని ఏర్పాటు చేసి న జిల్లెల చిన్నారెడ్డి ఇప్పుడు ప్రణాళికా సంఘం ఉ పాధ్యక్షుడిగా ఉన్నారు. నీటి తరలింపు అక్రమాన్ని ఆపాలని వారు డిమాండ్ చేశారు. మహబూబ్‌నగ ర్ జిల్లా ప్రజలు అమాయకంగా ఊరుకుంటారుని.. బతుకు జీవుడా అని వలసలు పోతారని పాలకు లు అనుకుంటున్నారు.

ప్రజలు, ప్రజానుకూల పార్టీలు గట్టిగా పోరాటా లు చేయకపోతే మహబూబ్‌నగర్ జిల్లా శాశ్వతం గా నష్టపోతుందని పేర్కొన్నారు. జిల్లాలోని విద్యా వంతులు, మేధావులు, విద్యార్థులు, ప్రజాస్వామిక వాదులు మన జిల్లా భవిష్యత్తు కోసం కృషి చేయాలని, ఈ అక్రమాలను అరికట్టాలని కోరారు.

పాలమూరు-రంగారెడ్డి జిల్లాల సాగునీటి సమస్య పరిష్కారం కోసం పాలమూ రు-డిండి పేరున ముందుకు తెచ్చిన సాగునీటి త రలింపు దుర్మార్గం.. అడ్డుకునే పోరాటాలు ఉధృతం చేస్తా మని వారు పేర్కొన్నారు.

కాలినడకన శబరిమలకు


పాదయాత్రగా వెళుతున్న అయ్యప్ప మాలధారులు

మక్తల్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణానికి చెందిన అయ్యప్ప భక్తుడు కూరగాయల రాము శుక్రవారం పాదయాత్రగా శబరిమలకు బయలుదేరాడు. స్థానిక అయ్యప్పస్వామి ఆల యం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇరుముడులతో సాగ నంపారు. గత 11ఏళ్లుగా పాదయాత్రగా వెళుతున్న భక్తుడ్ని గురుస్వాము లు అభినందించారు. అశోక్ గురుస్వామి, అనిల్ గురుస్వామి, కుమ్మరి రవి, కుమ్మరి రవి తదితరులు పాల్గొన్నారు.

కిక్‌బాక్సింగ్‌లో పతకాలు


కిక్‌బాక్సింగ్‌లో ప్రతిభ కనబరిచిన జిల్లా క్రీడాకారులు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ ఎల్‌బీస్టేడియంలో శనివారం జరిగిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి కిక్‌బాక్సింగ్ లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటారు. చాంద్‌నాయక్ రెండోస్థానం, త్రిపుర యాదవ్ మూడో స్థానంలో నిలిచినట్లు స్పోర్ట్స్ కిక్‌బాక్సింగ్ సెక్రటరీ రవి తెలిపారు. కిక్ బాక్సింగ్‌లో ప్రతిభ చాటడం పట్ల డీవైఎస్‌వో శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.

షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణపై అధ్యయనం కోసం 31న కలెక్టరేట్‌లో విచారణ

● హాజరుకానున్న తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్

మహబూబ్ నగర్ కలెక్టరేట్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణపై వివరణాత్మక అధ్యయనం కోసం విచారణ కమి షన్ తరఫున తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ షమీ మ్ అక్తర్, ఇతర సభ్యులు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి రానున్నా రని కలెక్టర్ విజయేందిర బోయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకటించబడిన షెడ్యూల్ ప్రకారం.. జిల్లా కేంద్రానికి ఈ నెల 31న ఉద యం 10.30 గంటలకు చేరుకొని, కలెక్టరేట్‌లో 11 గంటల నుంచి ఈ అం శంపై సంబంధిత వర్గాల ప్రజల దరఖాస్తులు తీసుకొని వారికి గల సమ స్యలు చర్చించనున్నారని ఆమె తెలిపారు. అదేవిధంగా ఈ విషయంలో సమీప ప్రాంతాల ప్రజలను కలవనున్నారని తెలిపారు. కావున ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి ఇట్టి కార్యక్రమంలో సంబంధిత సంఘాల ప్రతినిధులు, సంబంధిత వర్గాల సభ్యులు పాల్గొనాలని కోరారు.

పీయూ బంద్ ప్రశాంతం

- స్వచ్ఛందంగా తరగతులను బహిష్కరించిన విద్యార్థులు
- పీయూలో సమస్యలు పరిష్కరించక పోతే పెద్ద ఎత్తున ఆందోళన


పీయూ ఆవరణలో ఆందోళన చేస్తూ ర్యాలీ తీస్తున్న ఏబీవీపీ విద్యార్థి నాయకులు

పాలమూరు యూనివర్సిటీ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): యూనివర్సిటీలో విద్యా ర్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరి ష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం పాలమూరు యూనివర్సిటీలో ఎలాంటి వివాదాలు చేయకుండా పీయూ ఏబీవీపీ విద్యార్థి నాయకులు, విద్యార్థులు తరగతు లను స్వచ్ఛందంగా బహిష్కరిస్తూ బంద్ నిర్వహించారు. పీయూ పీజీ కళాశాల నుంచి ర్యాలీ నిర్వహిస్తూ పీయూ ఫార్మసీ కళాశాల, అకాడమిక్‌లోని తరగతులు బం ద్ చేయించారు.

యూనివర్సిటీ హాస్టళ్లలో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనలో అధికారులు విఫలమ య్యారని ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు. అధి కారులు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వ డంతో ఎలాంటి ధర్నా కార్యక్రమాలు, నిరసనలు చేపట్టకుండా విరమించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పీయూ ఏబీవీపీ విద్యార్థి నాయకులు కృష్ణ, వేణుగో పాల్, రవితేజ, జయశ్రీ, ప్రజ్ఞ, లక్ష్మి, శ్రావని, ఇందు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

న్యాక్‌కు సర్వం సిద్ధం చేయాలి

- పీయూ వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్


మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళ్లు అర్పిస్తున్న పీయూ వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ చెన్నప్ప, అధికారులు

పాలమూరు యూనివర్సిటీ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): పాలమూరు యూనివర్సిటీకి వచ్చే నెల 23నుంచి 25 వరకు న్యాక్ బృందాల సం దర్శన నేపథ్యంలో పీయూ అధికారులు అందరు న్యాక్‌కు సర్వం సిద్ధం చేయాలని పీయూ వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ ఆదేశించారు. శనివారం పీయూ ఫార్మసీ ఆడిటోరియంలో నిర్వహించిన న్యాక్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ఆర్థికవేత్త,రాజకీయవేత్త మా జీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పీయూ అధికారులతో కలిసి పూలమాల వేసి నివాళ్లు అ ర్పించారు.

ఈ సందర్భంగా పీయూ వీసీ మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థలో మన్మోహన్ సింగ్ కృషి మరువ లేనిదని అన్నారు. ఈ సవమావేశంలో భాగంగానే న్యాక్ గురించి పీయూ అధికారులకు, అ ధ్యాపకులకు సూచనలు సలహాలు చేశారు. న్యాక్ బృం దం సందర్శన పూర్తి అయ్యే వరకు అధికారులు గానీ అధ్యాపకులు గాని ఉద్యోగులు కానీ ఎవ్వరు అత్యవస రం తప్ప సెలవులు తీసుకోకూడదన్నారు. ఎప్పుడూ అందుబాటులో ఉండాలని, సర్వం సిద్ధం చేయాలని కోరారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ చెన్నప్ప, వీసీ ఓఎస్‌డీ డాక్టర్ మధుసూధన్ రెడ్డి, అధికారులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఒకే టీచర్

- మూడు అంగన్‌వాడీ కేంద్రాలకు ఆమే దిక్కు


కంభాళపురం గ్రామంలో పిల్లలతో అంగన్‌వాడీ టీచర్

- ఆయాలు లేక అవస్థలు

శ్రీరంగాపురం, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతం విద్యార్థులకు పూర్వ విద్య, సంరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూడు నుంచి ఆరు సంవత్సరాల చిన్నారులకు ఆటపాట లతో విద్య నేర్పడంతో పాటు బాలింతలు, గ ర్భి ణులకు, కిశోర్ బాలికలు ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల చిన్నారులకు పౌష్టికాహారా న్ని అందించేందుకు అంగన్‌వాడీ కేంద్రాలను ఏ ర్పాటు చేసింది. వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండల పరిధిలోని కంభాళపురం గ్రామంలో రెండు దశాబ్దాల కిందట ఏర్పాటు చేసిన అంగన్ వాడీ కేంద్రాలకు టీచర్లు, భవనాలు, ఆయాలు లేక చిన్నారులు ఆటపాటలకు, చదువులకు దూ రం అవుతున్నారు. కంభాళపురం గ్రామంలో రెం డు అంగన్‌వాడీ కేం ద్రాలు, సమీపంలో ఉ న్న తండా అంగన్‌వాడీ కేంద్రం కూడా మూ తపడటంతో మూడు కేంద్రాలకు ఒకే టీచర్‌తో ని ర్వహణ కొనసాగుతున్నది. దీనికి తోడు మూడు అంగన్‌వాడీ కేంద్రాలకు ఆయాలు లేకపోవడంతో టీచర్‌కు అవస్థలు తప్పడం లేదు. ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు కేంద్రంలో ని 30 నుంచి 40 మంది చిన్నారులకు సేవలు చే స్తున్నది. చిన్నారులకు వంటలు వండటం.. వారు బహిర్భూమికి వెళితే టీచర్ వారికి సపర్యాలు చేయాలి.

100 మందితో పాటు మూడు కేంద్రాలకు చెందిన గర్భిణీ, బాలింతలకు ఆహారం వడ్డించా లి. ఇన్ని అవస్థలు పడుతున్నా పాలకులు, అధి కారులు పట్టించుకున్న పాపాన పోలేదు. పగలు పూట పిల్లలకు సేవలు చేయడం.. రాత్రిపూట రి కార్డులు రాయడం అంగన్‌వాడీ టీచర్ పని భా రం ఎక్కువవుతోంది. కనీసం ఒక ఆయా ఉన్నా పరిస్థితి మెరుగుపడేది. పని భారం అధికమై అంగన్‌వాడీ టీచర్ అనారోగ్యానికి గురవుతున్నది. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి ఈ పాఠశాలకు వెంటనే టీచర్‌తో పాటు ఆయాలను నియమించాలని కంభాళపురం, తండా కేంద్రం లోని టీచర్‌ను నియమించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం నిర్మాణం కొనసాగుతు న్న అంగన్‌వాడీ భవనం 20 ఏళ్ల కిందట ని ర్మించడంతో పైకప్పు పెచ్చులు ఊడి విద్యార్థుల పై పడుతుండటంతో ప్రమాదం ఎప్పుడు సంభ విస్తుందోనని ఆందోళనలో ఉన్నారు.

మూడు ఏళ్ల నుంచి పనిభారంతోనే..



మూడు అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ మూడేళ్ల నుం చి నేనే చేస్తున్నా. రెండు కేంద్రాల చిన్నారులతో ప్రతిరోజు వారికి భోజనాలు, కేంద్రాలకు చెందిన రికార్డులు రాత్రిపూ ట రాయడం జరుగుతున్నది. పని భారం ఎక్కువ అవుతు న్నది. వెంటనే వేరే కేంద్రాలకు టీచర్లను, ఆయాలను నియమించాలి.

\- అలివేలిమ్మ అంగన్‌వాడీ టీచర్ కంభాళపురం

నోటిఫికేషన్ పడిన తర్వాత నియామకాలు చేపడతాం



వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న అంగన్ వాడీ టీచర్లకు ఆయాల పోస్టులకు నోటిఫికేషన్ ప డిన తర్వాత నియామకాలు చేపడతాం. అంగన్‌వా డీ భవనాలు లేని కేంద్రాలకు కొత్త భవనాలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం.

\- లక్ష్మమ్మ, అంగన్‌వాడీ ప్రాజెక్టు జిల్లా అధికారిణి

సీఎంఆర్ ధాన్యం చోరీలో ఎనిమిది మంది రిమాండ్

ఎర్రవల్లి, డిసెంబర్ 28 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల పరిధిలోని బీచుపల్లి గ్రామ శివారులో 44వ జాతీయ రహదారి పక్కను న్న విజయ ఆయిల్ మిల్లులో ప్రభుత్వం నిల్వ ఉంచిన సీఎంఆర్ వరి ధాన్యం చోరీ కేసులో శనివారం ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిం చారు. ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్ కథనం ప్రకారం... డీసీఎం మేకల వెంకటేష్‌తో పాటు సెక్యూరిటీ గార్డు ప్రభాకర్ నాయుడు, తోకలి విష్ణు, మొగిలి వెంకటేశ్వ రెడ్డిలను, ఎర్రవల్లి మండలం గార్లపాడు గ్రామానికి చెందిన చాకలి ప్రదీప్, కురు వ అజీత్, హరిచంద్ర, తెలుగు బీచుపల్లి అనే వ్యక్తులను అలంపూర్ సీఐ రఘు బాబు అరెస్టు చేసి అలంపూర్ కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. చోరీ చేసిన ధాన్యాన్ని రికవరీ చేసి డీసీఎంను సీజ్ చేసినట్లు ఎస్ఐ వివరించారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉత్తమ వైద్య సేవలు

● ఊట్కూర్ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంతోషి



ఊట్కూర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్నామని ఊట్కూర్ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంతోషి అన్నారు. శనివారం 'ఆంధ్రజ్యోతి' నిర్వహించిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు.

ప్రభుత్వ ఆసుపత్రులకు పూర్తి స్థాయిలో ప్రజలు ఎందుకు రావడం లేదు?

ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వైద్యం అందదనే అపోహ, చిన్నచూపు ఉంది. ఇక్కడ అన్నిరకాల పరీక్షలు, మందులతో పాటు అనుభవం కలిగిన వైద్య సిబ్బంది ఉన్నారు. రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా అందుతాయి.

ఆసుపత్రిలో ఎన్ని సబ్ సెంటర్లు ఉన్నాయి, ఎంతమంది సిబ్బంది ఉన్నారు?

ఆసుపత్రి పరిధిలో పగిడిమారి, కొల్లూర్‌తో పాటు ఊట్కూర్‌లో రెండు సబ్ సెంటర్లు ఉన్నాయి. ఆసుపత్రిలో 11 మంది సిబ్బందితో పాటు ఐదుగురు ఏఎన్‌ఎంలు ఉన్నారు.

ప్రజలకు ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారు?

నాలుగు సబ్ సెంటర్ల పరిధిలో నుంచి ప్రతీ వారం ఒక సబ్ సెంటర్ ప్రజలకు ఊట్కూర్ ఆసుపత్రిలో ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నాం. శిబిరంలో సాధారణ పరీక్షలతో పాటు, అవసరమైన వారికి మందులు ఇస్తున్నాం.

పీహెచ్‌సీలో పాము, కుక్క కాటుకు మందులు ఉన్నాయా?

ప్రస్తుతం కుక్కకాటు, పాము కాటుకు వ్యాక్సినేషన్ అందుబాటులో ఉన్నాయి. ఎవరికైనా ప్రమాదం జరిగితే ఆసుపత్రికి వచ్చి ఉచితంగా చికిత్స తీసుకోవచ్చు.

పేట యార్డులో ధాన్యం క్రయ విక్రయాలు

నారాయణపేట, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డుకు శనివారం ధాన్యం విక్రయానికి వచ్చింది. వివిధ రకాల ధాన్యం ధరలు ఈ విధంగా ఉన్నాయి.

ధాన్యం	క్వింటాల్	గరిష్ట (రూపాయలలో)	కనిష్ట
అలసందలు	3.43	7,701	7,701
వరి హంస	48	1950	1950
వరి సోన	506.40	2569	1,200
ఎర్రకందులు	2,198.63	8,671	5,500
తెల్ల కందులు	314.62	8,908	7,171
నల్ల కందులు	0.49	7,500	7,500

న్యూస్ బాక్స్

రెండు రోజుల పాటు మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్

నారాయణపేట టౌన్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మరికల్ నుంచి నారాయణపేటకు వెళ్లే దారిలో మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ మరమ్మతుల కారణంగా రెండు రోజుల పాటు జిల్లాలో నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు మిషన్ భగీరథ ఎస్‌ఈ పుట్ట వెంకటరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పేట, మక్తల్ మునిసిపాలిటీల పరిధిలోని 245 గ్రామాల్లో ఈనెల 29 నుంచి 31 సాయంత్రం వరకు నీటి సరఫరా ఉండదన్నారు. ప్రజలు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

పేటలో నీటి సరఫరాకు మార్గం సుగమం

నారాయణపేట, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట మునిసిపాలిటీలో మిషన్ భగీరథ అధికారులతో మునిసిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ మాట్లాడారు. సింగారం చౌరస్తా వద్ద రెండు రోజుల పాటు మునిసిపల్, భగీరథ అధికారులు నిత్యం శ్రమించడంతో శనివారం తాగునీటి సరఫరాకు మార్గం సుగమమైంది. దీంతో పట్టణ ప్రజలకు కాస్త ఊరట లభించింది.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోస్గి రూరల్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కోస్గి పట్టణంలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని జూనియర్ కళాశాల మైదాన పరిధిలో 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో పాటు, చెట్ల కొమ్మల తొలగింపు పనులు ఉన్నందున సరఫరాను నిలిపివేస్తామని ఆయన పేర్కొన్నారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం

నారాయణపేట, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): స్థానిక యాద్గిర్ రోడ్‌లోని అయ్యప్పస్వామి దేవాలయంలో శనివారం అయ్యప్ప రైస్‌మిల్ యజమాని జానకిరమేష్ దంపతులు మాలాధారులకు అన్నదానం నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. గురుస్వాములు ఉమాపతి, మోహన్, బాల్‌రాజ్, మహేష్, శ్రీధర్, సుభాష్ ఉన్నారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమ్మె

నారాయణపేట టౌన్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నారాయణపేట మునిసిపల్ పార్కు వద్ద కొనసాగుతున్న సమ్మె శనివారం 19వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

పందులతో ప్రాణ భయం

» చిన్నపొర్లలో ప్రజలను భయపెడుతున్న వరాహాలు » చిన్నారులపై దాడి
» శివారుకు తరలించాలని గ్రామస్థుల వేడుకోలు » పట్టించుకోని అధికారులు



చిన్నపొర్ల అంగన్‌వాడీ సెంటర్ ముందు సంచరిస్తున్న పందులు

ఊట్కూర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నపొర్ల గ్రామంలో పందులు ప్రజలను భయపెడుతున్నాయి. చిన్నపిల్లలను బయటకు పంపాలంటే ఎక్కడ కరుస్తాయోనని తల్లిదండ్రులు భయపడుతున్నారు. గ్రామంలో తిరుగుతున్న పందులు ఏకంగా ప్రహారీ దాటి ఇంటి పరిసరాల్లో నిత్యం తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. పందుల పెంపకందారులు ఊరి బయట ఓ షెడ్‌ను ఏర్పాటు చేసి అక్కడ వాటిని పెంచుకోవాలని అధికారులు గతంలో చెప్పినప్పటికి అది ఆచరణలో మాత్రం అమలు జరగలేదు. పెంపకందారులు పందులను ఊరి మీద వదిలేసి అవి పెద్దయ్యాక వ్యాపారం చేసుకుంటున్నారు. గ్రామంలో పిల్లలను తీసిన పందులు అటు వైపు నుంచి ఎవరు వెళ్లినా కరవడానికి వస్తున్నాయి. గతంలో ఇద్దరు చిన్నారులపై దాడిచేసి గాయపర్చిన సంఘటనలు ఉన్నాయి. గ్రామంలోని నవనీత అనే విద్యార్థినిపై ఇటీవల పందులు దాడి చేసి గాయపర్చాయి. కుటుంబ సభ్యులు చిన్నారికి వైద్య చికిత్స చేయించారు. పందులను ఊరి బయటకు తరలిస్తామని చెప్పడం తప్ప నేటికీ ఆచరణలో అమలు చేయడం లేదని వాపోతున్నారు.

పందులను గ్రామం వెలుపలికి తరలించాలి..



గ్రామంలో పందుల బెడద ఎక్కువ అయ్యింది. పిల్లలు బయటికి వెళితే ఎగబడుతున్నాయి. అధికారులకు వివరించినా వాటిని తరలించడం లేదు. గతంలో మా అమ్మాయిపై పందులు దాడి చేయడంతో చుట్టుపక్కల వారు తరమడంతో గాయాలతో బయట పడింది.

- దొబ్బలి నరేష్, చిన్నపొర్ల



ఏడవ వార్డులో ఓ ఇంటి పరిసరాల్లో తిరుగుతున్న పందులు

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగంగా పూర్తి చేయాలి

» కలెక్టర్ సిక్తా పట్నాయక్
» పేట, మక్తల్, ఊట్కూర్ మండలాల్లో సర్వే పరిశీలన
» కోస్గి, మద్దూర్ మండలాల్లో ట్రైనీ కలెక్టర్ తనిఖీ



మక్తల్ మండలం సోమేశ్వరబండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట రూరల్/మక్తల్ రూరల్/ఊట్కూర్/కోస్గి/మద్దూర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శనివారం పేట మండలంలోని లింగంపల్లి, కొల్లంపల్లి గ్రామాలతో పాటు, మక్తల్ మండలం లింగంపల్లి, సోమేశ్వర బండ, ఊట్కూర్ మండలం మల్లేపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆమె క్షేత్ర స్థాయిలో పరిశీలించి మాట్లాడారు. మిగతా జిల్లాలతో పోలిస్తే పేట జిల్లాలో సర్వే మందకొడిగా సాగుతుందన్నారు. ఈ నెలాఖరులోపు సర్వేను పూర్తి చేయాలని అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమాల్లో పేట, మక్తల్, ఊట్కూర్ ఎంపీడీవోలు సుదర్శన్, రమేష్, ధనుంజయ్‌గౌడ్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అదేవిధంగా, మక్తల్ మండలం ఖానాపూర్, కర్ని, టేకులపల్లి, గుడిగండ్ల గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను శనివారం డీపీవో కృష్ణ పరిశీలించారు. ఎంపీడీవో రమేష్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కోస్గి మునిసిపాలిటీలోని ఎనిమిది, తొమ్మిదో వార్డులతో పాటు, మద్దూర్ మండలం పల్లెర్ల గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ట్రైనీ కలెక్టర్ గరీమానరుల శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వే పారదర్శకంగా కొనసాగాలని ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి లబ్ధి చేకూర్చాలని అధికారులకు సూచించారు. కోస్గిలో మునిసిపల్ చైర్మన్ నాగరాజు, మద్దూర్‌లో ఎంపీడీవో నర్సింహారెడ్డి, ఎంపీవో రామన్న, గ్రామాల అధికారులు, సర్వే సిబ్బంది ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

» గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్
» కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ



మక్తల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

మక్తల్/నారాయణపేట టౌన్/మాగనూరు/నర్వ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు శనివారం మక్తల్ ఎంపీడీవో కార్యాలయం నుంచి అంబేడ్కర్ చౌరస్తా, ఆజాద్ నగర్ చౌరస్తా మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు కిరణ్, ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షుడు భగవంతు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీ కార్మికుల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్సు సదుపాయం కల్పించి పదవీ విరమణ బెనిఫిట్స్ కింద సహాయం అందించాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహ, నరేష్, కళ్యాణం రాజు, రామచంద్ర సుశాంత్, వెంకటయ్య, నర్సిములుగౌడ్, చంద్రప్ప, లక్ష్మమ్మ, తాయప్ప, లక్ష్మయ్య, మల్లేష్, అంజి, హన్మంతులు పాల్గొన్నారు.

అదేవిధంగా, పేట జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా నుంచి మునిసిపల్ పార్కు వరకు పంచాయతీ కార్మికులు ర్యాలీ చేపట్టేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ర్యాలీను ద్దేశించి టీయూసీఐ జిల్లా కార్యదర్శి రాము మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ అమరేంద్ర కృష్ణకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. టీయూసీఐ నాయకులు నరసింహ, జయలక్ష్మి, గోపాల్, ప్రశాంత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాగనూరులో పంచాయతీ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అంజనేయులు మాట్లాడారు. పంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు అశోక్, కార్యదర్శి వెంకటప్ప, రాకేష్, హనుమంతు, బందప్ప, నారాయణ, మారెప్ప పాల్గొన్నారు.

నర్వ మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో రెండవ రోజు కొనసాగిన పంచాయతీ కార్మికుల సమ్మెకు టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు కిరణ్ మద్దతు తెలిపి, మాట్లాడారు. కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

మహాదేవ, వేణుగోపాలస్వామి ఆలయాల కమిటీ ఎన్నిక

కోస్గి, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కోస్గి పట్టణంలోని వేణుగోపాలస్వామి, మహాదేవ(శంభుని గుడి) స్వామి ఆలయాల కమిటీలు ఏర్పాటు చేశారు. శనివారం దేవాదాయ శాఖ నారాయణపేట జిల్లా అసిస్టెంట్ కమిషనర్ మదన్‌మోహన్ రెడ్డి ఈ కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వేణుగోపాలస్వామి దేవాలయ కమిటీ సభ్యులుగా కృష్ణమూర్తి, బాల్‌రాజ్, పి.రఘురాములు, బి.అంజిలప్ప, ఎం.వెంకటయ్యలతో పాటు, ఆలయ పూజారిగా జయతీర్థాచారిని నియమించారు. అదేవిధంగా మహాదేవ ఆలయ సభ్యులుగా ఎం.సోమశేఖర్, వెంకట్రాములు, బి.వెంకటయ్య, ఎం.రమేష్, అంజిలయ్యతో పాటు, ఆలయ పూజారిగా మఠం విశ్వనాథంను నియమిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

బీఆర్ఎస్ పాలనలో బీసీలకు అన్యాయం

- బీసీ జాగృతి సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్

నారాయణపేట, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీలకు అన్యాయం జరిగిందని, అధికారం కోల్పోయాక ఆ పార్టీ నేడు బీసీల జపం చేస్తోందని బీసీ జాగృతి సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్ ఆరోపించారు. శనివారం నారాయణపేట అంబేడ్కర్ చౌరస్తాలో సేన నారాయణపేట నియోజకవర్గ అధ్యక్షుడు కుర్మయ్య ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్ ఆవిష్కరణకు ఆయన హాజరై, మాట్లాడారు. అధికారంలోకి వచ్చాక కేసీఆర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో 68 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి 2019లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 34 శాతం ఉన్న రిజర్వేషన్లు 22 శాతానికి తగ్గించి బీసీలకు 18 శాతం మాత్రమే అమలు చేసినప్పుడు కవిత ఎక్కడ నిద్రపోయారని.. ఆమెకు ఇప్పుడు బీసీలు గుర్తుకు వస్తున్నారా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీ నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు బాల్‌రామ్, నారాయణ, బాలప్ప, గణేష్, నవీన్, వెంకటేష్, భగత్‌రాజ్ ఉన్నారు.

ప్రకృతి పచ్చదనాన్ని ఆస్వాదించాలి

కోస్గి రూరల్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): జీవుల మనుగడకు నిలయమైన ప్రకృతి పచ్చదనాన్ని ఆస్వాదించడం అలవాటుగా మార్చుకొని ప్రకృతిని పరిరక్షించుకోవాలని జాతీయ హరిత దళ పాఠశాల స్థాయి సమన్వయకర్త వార్ల మల్లేశం అన్నారు. కోస్గి మండలం మీర్జాపూర్ గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థులతో శనివారం ఆయన ప్రకృతి నడక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు సమీప అటవీ ప్రాంతాన్ని సందర్శించారు. వివిధ రకాల మొక్కలను, పువ్వులను, వృక్షాలను, పక్షులను పరిశీలిస్తూ అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. ఔషధ, కలప మొక్కలు, కీటకాలు, సరీసృపాలు తదితర వాటిని గుర్తించి వివరాలు నమోదు చేసుకున్నారు. పాఠ్యాంశంతో ప్రకృతిని అనుసంధానించడం వలన విద్యార్థులకు చక్కటి అవగాహన ఏర్పడుతుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రధానోపాధ్యాయుడు వెంకట్రామిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డాక్టరేట్‌లు అందుకున్న జిల్లావాసులు

» బిజ్వార్ అంభాత్రాయ క్షేత్రం స్వామి ఆదిపరాశ్రీతో పాటు, భీష్మ ఫౌండేషన్ చైర్మన్ రాజ్‌కుమార్‌రెడ్డిలకు అవార్డులు




డాక్టరేట్ అవార్డుతో స్వామి ఆదిపరాశ్రీ, రాజ్‌కుమార్‌రెడ్డి

ఊట్కూర్/నారాయణపేట, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లావాసులు ఇద్దరికి తమిళనాడు రాష్ట్రంలోని హోసూర్‌లో గల ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డులను అందించింది. ఊట్కూర్ మండలం బిజ్వార్ గ్రామంలోని అంభాత్రాయ క్షేత్ర వ్యవస్థాపకుడు స్వామి ఆదిపరాశ్రీతో పాటు, పేట జిల్లాకు చెందిన భీష్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కె.రాజ్‌కుమార్‌రెడ్డిలకు ఆ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌లను అందించి, సత్కరించింది. హిందూ ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు కృషి చేస్తున్నందుకు గాను ఆదిపరాశ్రీకి, నిరుపేదలకు చేయూతనందిస్తున్నందుకు గాను రాజ్‌కుమార్‌రెడ్డిలకు అవార్డులు దక్కాయి.

నేడు జితమిత్ర రాయుల ఆరాధనోత్సవాలు

నారాయణపేట, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర స్వామి ఆలయంలో ఆదివారం జితమిత్ర రాయుల ఆరాధనోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు నర్సింహచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో విశేష పూజల అనంతరం బెంగళూర్‌కు చెందిన విద్వాన్ భీంసేనా ఆచార్య జితమిత్ర రాయుల మహిమలపై ఆధ్యాత్మిక ప్రవచనం చేస్తారని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

108లో ఉద్యోగ అవకాశం

నారాయణపేట న్యూటౌన్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): వైద్య ఆరోగ్యశాఖలో భాగంగా 108లో ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ (ఈఎంఈ) ఉద్యోగం కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ రాఘవేంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు 23 నుంచి 30 ఏళ్ల వయసు, బీటెక్ మెకానికల్, ఆటోమొబైల్, డిప్లమా మెకానికల్ విద్యార్హత కల్గి కనీసం ఐదేళ్ల అనుభవం ఉన్నవారు అర్హులన్నారు. పేట ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 31న ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూ ఉంటుందన్నారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ సెట్‌తో హాజరు కావాలని తెలిపారు.

తిప్రస్‌పల్లి మైత్రి సెంటర్‌లో పశువైద్య శిబిరం

ఊట్కూర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిప్రస్‌పల్లి గ్రామంలోని మైత్రి సెంటర్‌లో శనివారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భధారణ, గర్భకోశం తదితర వ్యాధులకు చికిత్సలు, దూడలకు డీవార్మింగ్ చేశారు. శిబిరంలో 60 పశువులకు చికిత్స చేశారు. డాక్టర్ సాయివరుణ్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ ఉత్తేజ్‌కుమార్, మైత్రి నరేష్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా వెంకటేష్



నారాయణపేట, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): నారాయణపేటకు చెందిన వెంకటేష్ ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. వెంకటేష్ పేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఈనెల 23 నుంచి 25 వరకు సిద్దిపేటలో జరిగిన పరిషత్ 43వ మహాసభల్లో వెంకటేష్‌ను ఎంపిక చేశారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించేలా పనిచేయాలి

» పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయండి » డీఈవో గోవిందరాజులు



బిజ్వార్ పాఠశాలలో డైనింగ్ హాల్‌ను పరిశీలిస్తున్న డీఈవో గోవిందరాజులు

ఊట్కూర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): 'పది' పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించేలా ఉపాధ్యాయులందరు పని చేయాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు అన్నారు. శనివారం మండలంలోని బిజ్వార్ గ్రామ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం గదిని, డైనింగ్ హాల్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రతీ ఉపాధ్యాయుడు ప్రణాళికాబద్ధంగా విద్యార్థులకు బోధన చేయాలని అన్నారు. వెంటనే సిలబస్‌ను పూర్తి చేసి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన జిల్లా ఇన్‌చార్జి యాదయ్యశెట్టి, హెచ్‌ఎంలు కిశోర్‌కుమార్, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు మహేష్, రమేష్, గోపాల్, నాగరాజు, గజలప్ప, శేఖర్, నరేష్, కృష్ణ ఉన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ జమీల్

మరికల్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మరికల్ మండలం ఇబ్రహీంపట్నం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తహసీల్దార్ జమీల్ పరిశీలించారు. ఈ సందర్భంగా వంట నిర్వాహకులతో ఆయన మాట్లాడారు. బియ్యంతో పాటు కూరగాయలు, పప్పు, ఇతర వంట సామగ్రిని పరిశీలించిన తర్వాత బాగుంటేనే వంట చేయాలని సూచించారు. ముందుగా ఇద్దరు మెస్ కమిటీ విద్యార్థులు రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలన్నారు. ఆర్ఐ సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

అంకితభావంతో విధులు నిర్వహించాలి: డీఎస్పీ



మద్దూర్ పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ లింగయ్య

మద్దూర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): అంకిత భావంతో విధులు నిర్వహిస్తేనే ప్రజల మన్ననలు పొందుతారని నారాయణపేట డీఎస్పీ లింగయ్య అన్నారు. శనివారం మద్దూర్ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. నమోదైన కేసులు, చేపట్టిన చర్యలు తదితర విషయాలను ఎస్ఐ రాంలాల్‌ను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు సూచనలు చేశారు. అంతకు ముందు సిబ్బంది పరేడ్‌ను వీక్షించారు. ఏఎస్ఐ ఉస్మాన్, సిబ్బంది ఉన్నారు.

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలి

ఊట్కూర్/మరికల్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రజలందరు ఆన్‌లైన్ దోపిడీ చేసే సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని సీఎఫ్ఎల్ కౌన్సెలర్ ఎస్‌కే చాంద్‌సుల్తానా అన్నారు. శనివారం ఊట్కూర్ మండలం పెద్దపొర్ల గ్రామంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఎస్‌బీఐ, వీఐడీఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక నేరగాళ్ల పెరగడంతో ఓటీపీలు, ఏటీఎం నెంబర్లు ఎవరికీ చెప్పొద్దని అన్నారు. మొబైల్ వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని, తెలియని లింక్‌లను ఓపెన్ చేయొద్దన్నారు. అలాగే ప్రభుత్వం తీసుకొచ్చిన బీమా పథకాలు, అకౌంట్ లావాదేవీలతో పాటు సుకన్య సమృద్ధి పథకం గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామస్థులు ఖాసీమప్ప, అంజప్ప, గాల శంకర్ తదితరులున్నారు.

అదేవిధంగా, మరికల్ మండలం పెద్దచింతకుంట గ్రామంలో సైబర్ నేరాలపై షీ టీం పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, బాల్య వివాహాలు చేయొద్దని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. డయల్ 100 కాల్స్‌పై ఎస్ఐ రాము అవగాహన కల్పించారు.

ఉపాధి హామీపై కొనసాగుతున్న సామాజిక తనిఖీ




కోస్గిలో కొనసాగుతున్న సామాజిక తనిఖీ సమావేశం

కోస్గి రూరల్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ మండల స్థాయి సమావేశం కొనసాగుతోంది. శనివారం నారాయణపేట జిల్లా ఉపాధి హామీ పథకం పీడీ మొగులప్ప ఆధ్వర్యంలో కోస్గి మండలంలోని 26 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఉపాధి హామీ పనుల ఆడిట్ కొనసాగుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులు, వాటి బిల్లుల వివరాలు తదితర అంశాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఉపాధి హామీ మండల ఏపీవో వేణుగోపాల్‌రెడ్డి, ఉమ్మడి మండల ఈసీలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో కలిసి ఆడిట్ నిర్వహిస్తున్నారు. శనివారం రాత్రి ఎనిమిది గంటల వరకు జరిగిన ఈ ఆడిట్‌లో 21 గ్రామ పంచాయతీలకు చెందిన వివరాలు జిల్లా అధికారులు నమోదు చేశారని ఇంకా ఐదు పంచాయతీల ఆడిట్ వివరాలు చేపట్టాల్సి ఉందన్నారు. శనివారం అర్ధరాత్రి వరకు ఆడిట్ కొనసాగే అవకాశముందని, వివరాలు ఆదివారం ప్రకటిస్తామని ఎంపీడీవో శ్రీధర్ తెలిపారు.

సంజీవరాయ ఆలయ నిర్మాణానికి ముందుకొచ్చిన నాయకులు

» దాతల విరాళాలతో పూర్తి చేయాలని నిర్ణయం



సంజీవరాయ దేవాలయంలో సమావేశమైన నాయకులు

దామరగిద్ద, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సంజీవరాయ దేవాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో అదే స్థలంలో నూతన ఆలయ నిర్మాణానికి స్థానిక నాయకులు పార్టీలకతీతంగా ముందుకొచ్చారు. తమ వంతు ఆర్థిక సహాయంతో పాటు దాతల సహకారంతో ఆలయం నిర్మించాలని శనివారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్ణయించారు. అదేవిధంగా దామరగిద్దలో ఉన్న ప్రతీ కుటుంబం కొంత సహాయం అందించే విధంగా ముందుకు రావాలని కోరారు. సమావేశంలో మాజీ ఎంపీపీ నర్సప్ప, భీమయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు బాల్‌రెడ్డి, ఖాజామియా, వెంకట్రాంరెడ్డి, తమ్మలిరఘు, వెంకట్రాములు, బీజేపీ నాయకుడు గోపాల్‌రావుతో పాటు పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

తిరుపతికి పాదయాత్రగా వెళ్లిన వెంకన్న భక్తులు



తిరుపతికి బయలుదేరుతున్న భక్తులు

కృష్ణ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గుడెబల్లూరు గ్రామంలో వెలసిన స్వయంభూలక్ష్మి వేంకటేశ్వరస్వామి భక్తులు శనివారం తిరుపతికి పాదయాత్రగా తరలివెళ్లారు. జనవరి 10న జరిగే వైకుంఠ దర్శనం కోసం దాదాపు 25 మంది భక్తులు మాలలు ధరించి ఆలయంలో పూజలు నిర్వహించారు. గ్రామస్థుడు వెంకన్న మాలాధారులను పొలిమేర వరకు సాగనంపారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు వాకిటి లక్ష్మీనారాయణ, సిద్రాంరెడ్డి, పూజారి లక్ష్మణ, కృష్ణమూర్తి, నాగప్ప ఉన్నారు.